# Dr. B.R.R. Govt Degree College

Jadcherla, Mahabubnagar

## Department Of Telugu

## Students' Group Project Work

## 2021 -2022

## TOPIC: Sthree Aidavathanam Shastreeyatha (Women's Marital Symbols – science)

Scanned with OKEN Scanner

**Dr. B. R. R. Government Degree College, Jadcherla, Mahbub Nagar**

# Department of Telugu

## Certificate

Academic year 2021 - 22 Project work prescribed for BA / BCom / B.Sc first / second / third year students - **TOPIC:** Sthree Aidavathanam Shastreeyatha

**(Women's Marital Symbols – science)**

The advice of the supervisor completed and submitted as per instructions.

| S.No | Admission No | Name Of the Student | Group | Sign |
|---|---|---|---|---|
| 1 | 210330064411038 | M.Srikanth | MPC E/M Ist | |
| 2 | 210330064411039 | M.Mahesh | ,, | Mahesh |
| 3 | 210330064411040 | M.Uday kiran Reddy | ,, | Uday Kiran Reddy |
| 4 | 210330064411043 | N.Priyanka | ,, | |
| 5 | 210330064411044 | P.Tharun kumar | ,, | |
| | | | | |

This is to certify that these students have completed the above project work as a team.

Supervisors

CR Ramadevi

S/C

Head of the Department

Principal

**PRINCIPAL**
Dr.B.R.R. Government Degree College
Jadcherla

Scanned with OKEN Scanner

**9. Name of the project:-**
**SthreeAidavathanam - Shasthriyatha**
**(Martial Symbols of Women)**
**No of students Participated:5**

**Need of the Project:-**

**As a result of knowing the greatness of women, there is a lot of opportunity to remove color differences and gender differences, similarly, love and respect for motherhood will increase. Students will have a good attitude towards society. Due to this project, it is necessary to take another step forward to achieve equality in the society by knowing the policy that everyone is equal regardless of who is great and who is low. formed**

**Project aims and objectives:-**

1. This project aims to achieve gender equality
2. Understanding that everyone is equal
3. Be respectful to women
4. Realizing the greatness of a woman

**Project outcome:-**

Society has learned how to be respectful towards women. Realized the greatness of woman. Knowing the extent to which women are needed in the society and how useful it is. All are equal the tendency to overlook gender differences has been realized. This is very useful for the society as it is known that it helps in the development of the country

Scanned with OKEN Scanner

# స్త్రీ ఐదవతనం – శాస్త్రీయత

## ఉపోద్ఘాతము

1) బొట్టు ఎందుకు పెట్టుకోవాలి?

మహిళలు బొట్టు ఎందుకు పెట్టుకోవాలి? దాని వెనక ఉన్న శాస్త్రీయ కారణాలు :=

=> బొట్టుని సంస్కృతంలో తిలకం అని అంటారు. నుదుటున బొట్టు పెట్టుకోవడం అనేది మన సనాతన సంప్రదాయపు విశిష్ట లక్షణం. బొట్టు పెట్టుకున్న వాళ్ళ ముఖం చూస్తూ ఉంటే, వారిలో తేజస్సు, వర్చస్సు, కళ తాండవిస్తుంది.

అందుకనే బొట్టులేని ముఖాన్ని చూడకూడదని సంప్రదాయాలు పాటించే పెద్దవారు అంటూ ఉంటారు. వైదిక కర్మలు ఆచరించేటప్పుడు నుదుటున తప్పకుండా తిలకారాధన చెయ్యాలని బ్రహ్మవైవర్త పురాణం చెబుతోంది. "స్నానం దానం తపో హోమో దేవతా పితృకర్మ చ తత్సర్వం నిష్ఫలం యాతి లలాటే తిలకం వినా బ్రాహ్మణాస్తిలకం కృత్వాకుర్యాత్సంధ్యా తర్పణామ్ !"

అంటే, పుణ్యస్నానాలు చేసేటప్పుడు, దానం చేస్తున్నప్పుడు, తపస్సును ఆచరించేటప్పుడు, హోమం చేస్తున్నప్పుడు, దేవతార్చన చేసే సమయంలో, పితృకర్మలను ఆచరిస్తున్నప్పుడు తప్పనిసరిగా నుదుటున తిలకారాధన చెయ్యాలి. లేకపోతే ఎటువంటి ఫలితాలు రావు. అదేవిధంగా బ్రాహ్మణులు సంధ్యావందనాన్ని చేసేటప్పుడు, తర్పణాలకు వదిలేటప్పుడు తప్పనిసరిగా తిలకాన్ని ధరించాలని అర్థం.

భారతీయ సంప్రదాయాలు, ఆచారాలు అనాదిగా, భారత ప్రజల జీవన విధానంలో కలిసిపోయి ప్రయాణం చేస్తున్నాయి. ఈ సాంప్రదాయాలలో, అత్యంత ముఖ్యమైనది, మహిళలు కుంకుమ బొట్టు పెట్టుకోవడం. ఇది కేవలం ఆచారం కాదు, దీని వెనక కొన్ని శాస్త్రీయ కారణాలు కూడా ఉన్నాయి. అవేంటో చూడండి:

1. శరీరం చల్ల బడుతుంది.

కుంకుమ బొట్టు పెట్టుకోవడం కేవలం, పెళ్ళి జరిగింది అని దానికి చిహ్నం మాత్రమే కాదు. కుంకుమలో మీరు మీ పాపిటలో పెట్టుకున్నప్పుడు, మీ శరీరానికి చల్లబరుస్తుంది.

2. మెదడును ఉత్సాహంగా ఉంచుతుంది.

కుంకుమలో పసుపు, నిమ్మ ఉంటాయి. వీటికి ఉన్న కుంకుమను నుదుటిమీద పెట్టుకోవడం వలన, మెదడులోని కణాలను ప్రేరేపితం చేస్తాయి.

3. ఏకాగ్రతను పెంచుతాయి.

నొసటి మీద వలయాకారంలో బొట్టు పెట్టుకోవడం వలన, ఏకాగ్రత పెరుగుతుంది. నొసటి ప్రాంతంలో అన్ని నాడులు కేంద్రీకృతం అయ్యి ఉంటాయి. అక్కడ పెట్టుకోవడం వలన మీరు చేసే పని మీద ఏకాగ్రత పెరుగుతుంది.

అందుకే ఓల్డ్ ఫ్యాషన అనుకోకుండా, అప్పుడప్పుడు నుదుటున కుంకుమ బొట్టు పెట్టుకోవడానికి ప్రయత్నించండి.

Scanned with OKEN Scanner

## మహిళలు గాజులు ఎందుకు వేసుకోవాలి?

మహిళలు గాజులు ఎందుకు వేసుకోవాలి? దాని వెనక ఉన్న శాస్త్రీయ కారణాలు :-
మహిళలు చేతికి గాజులు వేసుకోవడం అనేది అనాదిగా వస్తున్న సాంప్రదాయం. ఇప్పటికీ చాలా మంది ఆడవాళ్ళు చేతికి గాజులు లేకుండా ఉండరు. అందంగా అలంకరించుకోవడంతో పాటు చేతినిండా గాజులు వేసుకుంటారు. అంతేకాదు ఈ మధ్యకాలంలో గాజులు దుస్తులకు తగ్గినట్టుగా వేర్వేరు పదార్థాలతో రకరకాల డిజైన్లు, రంగుల్లో తయారుచేస్తున్నారు. కాబట్టి ప్రతి ఒక్కరూ గాజులు వేసుకునేందుకు బాగా ఇష్టపడుతున్నారు.

## భారతీయ సంప్రదాయ ప్రకారం.....

పెళ్లైన ఆడవాళ్ళు తప్పకుండా చేతికి గాజులు వేసుకోవాలి అంటుంటారు. పుణ్య స్త్రీ గాజులు వేసుకోవడం వల్ల తన భర్త, పిల్లలు ఆరోగ్యంగా ఉంటారని కూడా చెబుతుంటారు. ఇంకొందరు.... చేతికున్న గాజులు తీసి వేరేవి వేసుకున్నప్పుడు కూడా చెయ్యి బోసిగా ఉంచకుండా ఒకటి, రెండు అలాగే ఉంచి.... కొత్తవి వేసుకున్నాకే పాత వాటిని పగలగొట్టాలి అంటుంటారు. గాజులను అంత సెంటిమెంట్ గా ఫీల అవుతున్నారన్నమాట.

మరి ఆడవాళ్ళు గాజులు వేసుకోవడం వెనుక కేవలం సెంటిమెంట్ మాత్రమే ఉందా లేక.... సైంటిఫిక్ రీజన్ ఏమైనా ఉందా అని కొందరు నిపుణులు రకరకాల

Scanned with OKEN Scanner

పరిశోధనలు చేశారు. ఆ స్టడీల ప్రకారం ..... చేతికి గాజులు వేసుకోవడం వల్ల చాలా రకాల ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయట. అవేంటంటే.....

## రక్త ప్రసరణ, శక్తి

సాధారణంగా మనిషి మణికట్టు భాగం నిరంతరం ఏదో ఒక పని చేస్తూనే ఉంటుంది.

అందుకనే పల్స్ చెక్ చేయడానికి కూడా మణికట్టు భాగాన్ని పరిశీలిస్తారు. మహిళలు వేసుకునే గాజులు కూడా సరిగ్గా అక్కడే ఉంటాయి. ఆ గాజుల ఘర్షణ రక్త ప్రసరణ పెరుగుతుంది. అంతేకాదు.... ఇవి రింగ్ ఆకారంలో ఉంటాయి గనుక.... లోపల ఉన్న శక్తి బయటకు రాకుండా, చర్మం నుంచి బయటకు వెళ్లుతున్న విద్యుత్ తిరిగి శరీరంలోకి చేరేందుకు గాజులు సహాయపడతాయట.

## కడుపులోని బిడ్డకు మంచిది.

గాజులు ముఖ్యంగా కడుపుతో ఉన్నవారికి బహుమతిగా ఇస్తుంటారు. ఎందుకంటే గాజులు చేసే శబ్దాలు కడుపులోని శిశువుకు ఉత్తేజనలను అందిస్తాయట. వాటి సవ్వడి కడుపులోని బిడ్డకు మంచి సంగీతం లాగా అనిపిస్తుంది. వాటిలో ధ్వనికి సామర్థ్యాన్ని పెంచడంతో పాటు గర్భిణి స్త్రీని ఒత్తిడి, నిరాశ లాంటి వాటి నుంచి దూరం చేస్తుంది.

Scanned with OKEN Scanner